www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 17 | గురువారం | 15 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

బస్టాండు పరిసర ప్రాంతాలలో
జేబుదొంగలు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి



3

# ఇంజనీర్లు ఎవరి ఒత్తిళ్లకు
# తలొగ్గవద్దు

- జలసౌధలో నీటిపారుదల శాఖ ఏఈ, జేటీవోలకు నియామక పత్రాలు
- ప్రాజెక్టుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని ఇంజనీర్లకు సీఎం సూచన
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, వైఫల్యాలపై కేసీఆర్‌పై సీఎం విమర్శలు
- సీఎం రేవంత్ రెడ్డి



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని నీటిపా రుదల ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఇంజనీర్లు ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని జలసౌధ ప్రాంగణంలో నిర్వహించిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో భాగంగా, నీటిపారుదల శాఖలో కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈ), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లకు (జేటీవో) ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, ప్రాజెక్టుల విషయంలో పటిష్టతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే నెహ్రూ ఆంధ్రప్రదేశ్‌లో భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. "నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టుల ద్వారానే ఇప్పటికీ మనకు నీరు అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులు ఎన్నో వరదలను తట్టుకుని నిలబడ్డాయి" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "సుమారు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కుంగిపోయింది. ప్రపంచంలో మరెక్కడా ఇలాంటి ఘటన జరగలేదు. ఈ ప్రాజెక్టు ద్వారా అదనంగా ఒక్క వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా ప్రాజెక్టును నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది" అని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క వంటి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.




## భారత ఓడరేవులో 21 మంది పాకిస్థానీలు

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్-పాకిస్థాన్ మధ్య చెలరేగిన ఉద్రిక్తతలు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతున్నప్పటికీ దేశంలోని అన్ని ఓడరేవుల వద్ద కట్టుదిట్టమైన భద్రతను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఒడిశా లోని పారదీప్ 2లో..

## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల భేటీ



- చైనాకు భారత్ షాక్..
ఇది మామూలు దెబ్బ కాదు

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు బుధవారం నాడు భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను రాష్ట్రపతికి వీరు 2లో..




## ఆపరేషన్ సిందూర్‌పై అసత్య ప్రచారం

తీవ్రంగా స్పందించిన భారత్

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిందన్న ఆరోపణలపై టర్కీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రసార సంస్థ 'టీఆర్టీ వరల్డ్' ఎక్స్ ఖాతాను భారత ప్రభుత్వం బుధవారం నిలిపివేసింది. 2లో..

## ఎగుమతుల్లో రికార్డు స్థాయి పెరుగుదల



మేక్ ఇన్ ఇండియా' సత్తా...
రక్షణ ఎగుమతుల్లో కొత్త శిఖరాలు

తొలిఅడుగు, డెస్క్ : భారత రక్షణ రంగం 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో అద్భుత ప్రగతి సాధిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశ రక్షణ ఎగుమతులు రూ. 23,622 కోట్లకు చేరి 2లో..

## కర్రెగుట్టలో 31 మంది మావోయిస్టుల హతం

వెల్లడించిన సీఆర్పీఎఫ్ డీజీ జీపీ సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలేలా చేశాయి. ఉసురు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట కేంద్రంగా చేపట్టిన ఆపరేషన్‌లో మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించినట్లు సీఆర్పీఎఫ్ డీజీ జీపీ సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం ప్రకటించారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను బుధవారం బీజాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు వెల్లడించారు. సుమారు 21 రోజుల పాటు సాగిన ఈ కీలక ఆపరేషన్‌లో మృతి చెందిన 31 మంది మావోయిస్టులలో 16 మంది మహిళలు ఉన్నారని అధికారులు తెలిపారు. హతమైన 2లో..

## బతుకమ్మ ఆడి ఓరుగల్లులో ప్రపంచ సుందరీమణుల సందడి!

వేయిస్థంబాల గుడిలో వేదాశీర్వచనం అందుకున్న సుందరీమణులు




తొలిఅడుగు, వరంగల్ : ప్రపంచ సుందరి-2025 పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన వివిధ దేశాల సుందరీమణులు భారతీయ సంస్కృతి, వారసత్వాలను ఆస్వాదించే పర్యటనలో భాగంగా బుధవారం చారిత్రక నగరమైన ఓరుగల్లులో అడుగుపెట్టారు. తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఆడి, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప ఆలయ శిల్ప సౌందర్యాన్ని తిలకించి వారు 2లో..

## శ్రవణ్ రావును విచారిస్తున్న సీసీఎస్ పోలీసులు



తొలిఅడుగు, హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసు లో నిందితుడు శ్రవణ్ రావును విచారిస్తున్న సీసీఎస్ పోలీసుల విచారణ కొనసాగుతోంది. అఖండ ఇండియా టెక్ ప్రయివేటు లిమిటెడ్‌ను మోసం చేసిన కేసులో శ్రవణ్ రావును అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఏ4గా శ్రవణ్ రావు భార్య స్వాతి రావును చేర్చారు. స్వాతిరావును కూడా సీసీఎస్ పోలీసులు విచారణ చేయనున్నారు. 2లో..

## 'దోస్త్'పై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరణ



తొలిఅడుగు, హైదరాబాద్ : డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి సంబంధించిన దోస్త్ నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. ఎస్సీ వర్గీకరణపై దాఖలైన పిటిషన్లు తేలేవరకు ఎస్సీ కులాలకు చెందిన విద్యార్థుల సీట్ల భర్తీని ఆపడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే మాల మహానాడు, షెడ్యూల్డ్ కులాల ఐక్య వేదిక వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశాయి. వాటిపై ఇప్పటికే ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన హైకోర్టు... ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. తాజాగా నూతన ఎస్సీ వర్గీకరణ చట్టం ఆధారంగా డిగ్రీ సీట్ల కేటాయింపును ఆపాలని కోరుతూ పిటిషనర్లు మాలమహానాడు, షెడ్యూల్డ్ కులాల ఐక్య వేదిక పిటిషన్లలో మధ్యంతర అప్లికేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 29న సీట్ల కేటాయింపు ఉందని, ఎస్సీ కులాల విద్యార్థుల సీట్ల కేటాయింపును కనీసం జూన్ 9వరకు ఆపాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది మామిడి అవినాశ్ రెడ్డి కోరారు. అడ్వకేట్ జనరల్ 2లో..

# ఆపరేషన్ సిందూర్ పై అసత్య ప్రచారం

మొదటిపేజీ తరువాయి

పాకిస్థాన్ ఉపయోగించిన టర్కీ నిర్మిత డ్రోన్లు భారత గగనతలంలోకి చొరబడినట్లు ఫోరెన్సిక్ నివేదికలు వెల్లడైన కొద్ది రోజులకే ఈ చర్య తీసుకోవడం గమనార్హం. పాకిస్థాన్ చేసిన చొరబాటు యత్నాన్ని భారత రక్షణ దళాలు తక్షణమే తిప్పికొట్టాయి, భారత భూభాగానికి ఎలాంటి నష్టం జరగకుండా చూసుకున్నాయి. అదే సమయంలో, చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీడియా సంస్థలైన గ్లోబల్ టైమ్స్, జిన్హువాలకు చెందిన ఎక్స్ ఖాతాలను కూడా కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో భారత సైన్యం గురించి ధృవీకరించని, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ఈ సంస్థలు వ్యాప్తి చేస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం ఈ ఖాతాలను యాక్సెస్ చేయడానికి ప్రయత్నిస్తే, "ఖాతా నిలిపివేయబడింది. చట్టపరమైన డిమాండ్‌కు ప్రతిస్పందనగా భారతదేశంలో నిలిపివేయబడింది" అనే సందేశం కనిపిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్తాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ కచ్చితమైన వైమానిక దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ దాడుల అనంతరం టీఆర్టీ వరల్డ్ తప్పుడు సమాచారం, నకిలీ వార్తలను ప్రచారం చేసినట్లు గుర్తించారు.

# రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల భేటీ

వివరించారు.

– చైనాకు భారత్ షాక్.. ఇది మామూలు దెబ్బ కాదు

రాష్ట్రపతి భవన్‌లో ఆర్మీ ఉన్నతాధికారులు తనను కలిసిన ఫోటోను రాష్ట్రపతి ముర్ము షేర్ చేశారు. సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి తనను కలుసుకున్నారని ఈ పోస్ట్‌లో రాష్ట్రపతి తెలిపారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను తెలియజేశారని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు పోరాడిన తీరును రాష్ట్రపతి ఈ సందర్భంగా అభినందించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది చోట్ల ఉగ్రశిబిరాలపై భారత త్రివిధ దళాల బలగాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో ఉగ్రశిబిరాలు నేలమట్టం కావడంతోపాటు 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఇందుకు బదులుగా భారత మిలటరీ, సివిలియన్ ఏరియాల్లో పాక్ దాడులకు దిగడంతో భారత్ సమర్ధవంతంగా వాటిని తిప్పికొట్టింది. 11 పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లపై కీలక దాడులు జరిపింది. దీంతో కాళ్లబేరానికొచ్చిన పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన చేయడంతో అందుకు భారత్ అంగీకరించింది. ఉగ్రవాదంపై ఆపరేషన్ సిందూర్ కొత్త నిర్వచనం ఇచ్చిందని, టెర్రరిజం మూలాలు ఎక్కడున్నా భీకరంగా దాడులు చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. పాక్ న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌కు లొంగే ప్రసక్తే లేదని, ఉగ్రశిబిరాలను సమూలంగా నాశనం



చేస్తామన్నారు. టెర్రరిజం, టెర్రరిజం వెనక ఉన్న ప్రధాన సూత్రధారులను వేర్వేరుగా చూడమన్నారు. భారత్‌ను, దేశ ప్రజలను పరిరక్షించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటూనే ఉంటామని ప్రధాని స్పష్టం చేశారు.

# ఎగుమతుల్లో రికార్డు స్థాయి పెరుగుదల

మొదటిపేజీ తరువాయి

చారిత్రక రికార్డు సృష్టిం చాయి. ఇది దేశ రక్షణ చరిత్రలోనే అత్యధి కం కావడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో రూ.21,083 కోట్లుగా ఉన్న ఎగుమతులు, ఈ ఏడాది 12.04% వృద్ధిని నమోదు చేశాయి. 2013-14లో కేవలం రూ.686 కోట్లుగా ఉన్న ఎగుమతులు ఇప్పుడు ఏకంగా 34 రెట్లు పెరగడం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమ పటిష్టతకు నిదర్శనమని రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం భారత్ సుమారు 80 దేశాలకు రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తుండగా... 2029 నాటికి ఈ ఎగుమతులను రూ.50,000 కోట్లకు చేర్చాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' భారత ఆయుధ వ్యవస్థల నాణ్యతను, సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాగా, రక్షణ రంగ ఎగుమతుల్లో ప్రైవేటు సంస్థల వాటా రూ.15,233 కోట్లు కాగా, ప్రభుత్వ రంగ సంస్థలు రూ.8,389 కోట్ల విలువైన ఉత్పత్తులను అందించాయి. ముఖ్యంగాల ఎగుమతి పనితీరు గత ఏడాదితో పోలిస్తే 42.85% పెరగడం భారత రక్షణ ఉత్పత్తులకు అంతర్జాతీయంగా పెరుగుతున్న ఆమోదాన్ని సూచిస్తోంది. దేశీయ తయారీని ప్రోత్సహించడానికి ప్రభుత్వం విధానపరమైన సరళీకరణలు, ఆన్‌లైన్ అనుమతి వేదికలు వంటి అనేక చర్యలు చేపట్టింది. మందుగుండు సామగ్రి, ఆయుధాలు, విడిభాగాలు వంటి అనేక రకాల సైనిక పరికరాలను భారత్ విజయవంతంగా ఎగుమతి చేస్తోంది. ఈ గణనీయమైన వృద్ధి, దిగుమతులపై ఆధారపడే స్థాయి నుంచి రక్షణ ఉత్పత్తుల తయారీదారుగా, ఎగుమతిదారుగా భారత్ రూపాంతరం చెందుతోందనడానికి నిదర్శనం.

# కర్రెగుట్టలో 31 మంది మావోయిస్టుల హతం

మొదటిపేజీ తరువాయి

మావోయిస్టులపై ప్రభుత్వం గతంలో మొత్తం రూ.1.72 కోట్ల రివార్డును ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ ఎదురుకాల్పులు, ఆపరేషన్ క్రమంలో 18 మంది భద్రతా సిబ్బంది గాయపడినట్లు వెల్లడించారు. మరణించిన మావోయిస్టులలో ఇప్పటివరకు 20 మందిని గుర్తించామని, మరో 11 మందిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలం నుంచి 35 అత్యాధునిక ఆయుధాలను కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 21వ తేదీన ప్రారంభమైన కర్రెగుట్ట ఆపరేషన్ మే 11వ తేదీ వరకు కొనసాగిందని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలలో భాగంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు మొత్తం 174 మంది కరడుగట్టిన మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.



# బతుకమ్మ ఆడి ఓరుగల్లులో ప్రపంచ సుందరీమణుల సందడి!

మొదటిపేజీ తరువాయి

మంత్రముగ్ధులయ్యారు. ఈ పర్యటనకు జిల్లా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా వరంగల్‌కు చేరుకున్న ఈ అందాల బృందానికి హన్మకొండలోని హరిత కాకతీయ రిసార్టు వద్ద ఘనస్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నగర పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, స్థానిక మహిళలు సంప్రదాయ పద్ధతిలో మేళతాళాలు, బతుకమ్మలతో వారిని ఆహ్వానించారు. అనంతరం, హరిత కాకతీయ ప్రాంగణంలో స్థానిక మహిళలతో కలిసి ఈ సుందరీమణులు బతుకమ్మ ఆడారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఆ తర్వాత, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి ఈ బృందం బయలుదేరింది. ఆలయ ప్రాంగణంలో భారతీయ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ కొందరు అందాలభామలు చీరకట్టులో మెరిసిపోయారు. వారంతా కలిసి గ్రూప్ ఫోటో తీసుకున్నారు. ఆలయ విశిష్టత, కాకతీయ శిల్పకళా నైపుణ్యం గురించి టూరిజం గైడ్లు వారికి సవివరంగా తెలియజేశారు. రామప్ప నిర్మాణ శైలి, శిల్పాలలోని జీవకళ వారిని అబ్బురపరిచాయి. సుందరీమణులు రెండు బృందాలుగా విడిపోయి వరంగల్ నగరంలోని ఇతర చారిత్రక ప్రదేశాలను కూడా సందర్శించారు. వరంగల్ వేయి స్థంబాల గుడిని దర్శించుకున్న ప్రపంచ సుందరీమణులకు వేదపండితులు ఆశీర్వచనం అందించారు. ఈ పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ముగ్గురు డీసీపీలు, ఒక అదనపు డీసీపీ, 11 మంది ఏసీపీలు, 32 మంది ఇన్‌స్పెక్టర్లు, 81 మంది ఎస్సైలు, 115 మంది కానిస్టేబుళ్లతో పాటు 325 మంది మహిళా పోలీసులు, 106 మంది హోంగార్డులు, 210 మంది ప్రత్యేక పోలీసులు (డిస్ట్రిక్ట్ గార్డ్స్) బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు. బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ బృందాలు కూడా భద్రతా పర్యవేక్షణలో నిమగ్నమయ్యాయి. మొత్తంగా వెయ్యి మందికి పైగా పోలీసు సిబ్బందితో ఈ పర్యటనకు భద్రత కల్పించారు.

# భారత ఓడరేవులో 21 మంది పాకిస్థానీలు

మొదటిపేజీ తరువాయి




పోర్టు కు వచ్చిన ఓ ఓడ కలకలం రేపింది. ఆ ఓడలో 21 మంది పాకిస్థానీ సిబ్బంది ఉన్నట్లు అధికారులు గుర్తించడంతో కలకలం రేగింది. దాంతో ఆ పోర్టు భద్రతను మరింత పెంచారు. ఆ ప్రాంతంలో వెంటనే హై అలర్ట్ ప్రకటించారు. బుధవారం ఉదయం దక్షిణ కొరియా నుంచి సింగపూర్ మీదుగా ఓ నౌక పారదీప్ పోర్టుకు చేరింది. 'ఎమ్‌టీ సైరెన్' పేరుతో ఉన్న ఈ షిప్‌లో మొత్తం 25 మంది సిబ్బంది ఉన్నారు. ఈ షిప్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ కోసం ముడి చమురును తీసుకొచ్చింది. ఈ సందర్భంగా తనిఖీలు చేపట్టగా ఆ నౌకలోని సిబ్బందిలో 21 మందిని పాకిస్థానీలుగా గుర్తించారు. ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి దీని గురించి సమాచారం అందడంతో వెంటనే ఒడిశా మెరైన్ పోలీసులు, సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. పోర్టులో భద్రతను మరింత పెంచినట్లు మెరైన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బబితా దుహేరి తెలిపారు. ఓడరేవు ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఈ నౌక పోర్టుకు 20 కిలోమీటర్ల దూరంలోని 'పీఎం బెర్త్' వద్ద లంగర్ వేసి ఉంది. ఇందులో 11,350 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముడి చమురు అన్‌లోడింగ్ పూర్తయ్యేవరకు 25 మంది సిబ్బంది నౌక నుంచి బయటికి రాకుండా భద్రతాఏర్పాట్లు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# శ్రవణ్ రావును విచారిస్తున్న సీసీఎస్ పోలీసులు

మొదటిపేజీ తరువాయి

ఇన్ రథమ్ ఎనర్జీ ప్రయివేటు లిమిట్ డైరెక్టర్ అని చెప్పి శ్రవణ్ రావు మోసం చేశారు. ముడి ఇనుము సరఫరా చేసేందుకు అఖండ ఇండియా టెక్ ప్రయివేటు లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. టన్నుకు రూ. 300 లాభం వస్తుందని చెప్పి రూ. 6.5 కోట్లు వసూలు చేసి.. మోసం చేసినట్లు సీసీఎస్ పోలీసులు గుర్తించారు. ఈ కేసులో భర్త శ్రవణ్ రావుతో కలిసి భార్య స్వాతి రావు మోసం చేసినట్లు నిర్ధారించారు. కాగా బెంగళూరులోని తన కంపెనీ నుంచి ఇనుప ఖనిజం కొనుగోలు చేస్తే అధిక లాభాలు ఇస్తానని నమ్మించిన శ్రవణ్‌రావు.. హైదరాబాద్‌లోని అఖండ ఇన్‌ఫ్రాటెక్ కంపెనీకి రూ.6.5 కోట్లు టోపీ పెట్టాడు. ఈ కేసులో మంగళవారం శ్రవణ్‌రావును విచారించిన సీసీఎస్ పోలీసులు, ఆయనను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీసీఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌లోని మిథిలా నగర్‌లో ఉన్న అఖండ ఇన్‌ఫ్రాటెక్ సంస్థ ప్రధాన కార్యాలయానికి ఇన్‌రిథ్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న శ్రవణ్ రావు 2022 జూన్‌లో వెళ్లారు. అక్కడ అఖండ డైరెక్టర్ ఆకర్ష్ కృష్ణను కలిశారు. బెంగళూరులోని సండూరులో ఉన్న ఎకోర్ ఇండస్ట్రీస్ తన ఆధీనంలోనే ఉందని, దానికి ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లు బురిడీ కొట్టించారు. ఎకోర్ ఇండస్ట్రీస్ నుంచి ఇనుప ఖనిజం (ముడి ఇనుము) కొనుగోలు చేస్తే టన్నుకు రూ.300 లాభం ఉంటుందని నమ్మబలికారు. శ్రవణ్ మాటలు నమ్మిన అఖండ సంస్థ.. విడతల వారీగా రూ. కోట్ల విలువైన ఖనిజాన్ని కొనుగోలు చేసింది. తన అకౌంటెంట్ ద్వారా మెయిల్ చేయించి అఖండ నుంచి రూ. 6.5 కోట్ల పై చిలుకు డబ్బును తన ఖాతాలకు మళ్లించుకున్నారు. ఆ తర్వాత సరుకు సరఫరా చేయలేదు. దీనిపై 2024 జూలైలో అఖండ సంస్థ ప్రతినిధులు ఆరా తీయగా.. శ్రవణ్‌రావుతో పాటు ఎకోర్ ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న ఉమా మహేశ్వర్‌రెడ్డి, శ్రవణ్‌రావు అనుచరుడు వేదమూర్తితో కలిసి అఖండ సంస్థకు రూ. 6.5 కోట్లకు పైగా టోపీ పెట్టినట్లు గుర్తించారు.

# 'దోస్త్'పై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరణ

సుదర్శన్ రెడ్డి వాదిస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టరూపం దాల్చి అమల్లోకి వచ్చిందని, అమలులో ఉన్న ఒక చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లలో మ?ధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. వాదనలు విన్న జస్టిస్ పుల్ల కార్తీక్, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు ధర్మాసనం.. దోస్త్ నోటిఫికేషన్, సీట్ల భర్తీపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. విచారణను జూన్ 10వ తేదీకి వాయిదా వేసింది. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న మైలాన్ ల్యాబొరేటరీపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోరాదని హైకోర్టు మ?ధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మైలాన్‌లోని ఒక యూనిట్‌లో పేలుడు సంభవించడంతో విద్యుత్ కనెక్షన్ తొలగించాలని కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. చిన్న యూనిట్‌లో మానవ తప్పిదం వల్ల జరిగిన పేలుడుతో మొత్తం సంస్థపై చర్యలు తీసుకోవడం సబబు కాదని



మొదటిపేజీ తరువాయి

మైలాన్ తరఫు న్యాయవాది వాదించారు.

# ఆర్ఎస్ఎస్ అంటే దేశభక్తులను తయారు చేసే పరిశ్రమ..

- దేశభక్తులు జాతీయవాదులే కాంగ్రెస్ టార్గెట్..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్



తొలిఅడుగు, ధర్మపురి, మే 14 : పెగడపెల్లి:ఆదివాసీలకు దళితులకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని గాంధీని చంపిన గాడ్సే మార్గంలోనే ఆర్ఎస్ఎస్ పయనిస్తుందని మంచిర్యాల జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలు కోట్లాది దేశభక్తుల,జాతీయవాదుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని వాటిని వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. పెగడపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనేది దేశభక్తులను తయారు చేసే ఒక గొప్ప పరిశ్రమ అని అలాంటి సంస్థపై నీచాతి నీచంగా ఆరోపణలు చేయడం సూర్యుడు పై ఉమ్మేయడం లాంటిదేనని అన్నారు. గనుల కోసం బిజెపి అడవిని లూటీ చేస్తుంది అనడంలో వాస్తవం లేదని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల్లో ఉన్న చెట్లను నరికి అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని అన్నారు. నెహ్రూ ఏ రోజు కూడా దేశం కోసం పనిచేయలేదని పనిచేసేవాడైతే భారత భూభాగాన్ని పాకిస్తాన్ చైనాలకు అప్పనంగా ఇచ్చేవారు కాదని అన్నారు. అంబేద్కర్ గారిని అడుగడుగునా అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ పేరును ఉచ్చరించే నైతిక హక్కు లేదన్నారు. నూటికి నూరు శాతం అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగంలోని అంశాలను తూ.చ తప్పకుండా పాటిస్తూ నరేంద్ర మోడీ గారు భారత దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అది జీర్ణించుకోలేక బిజెపిపై కాంగ్రెస్ నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని అన్నారు.గతంలో 60 ఏళ్లు ఏకచత్రాధిపత్యంగ దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆదివాసుల గురించి ఏనాడు పట్టించుకోలేదని కనీస మౌలిక సదుపాయాలు సమకూర్చలేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాకనే అంత్యోదయ అనే మూల సిద్ధాంతాన్ని ఆచరించి దేశంలోని 18 వేల ఆదివాసి గ్రామాలకు కనీస సౌకర్యాలైన రోడ్లు,తాగునీరు,విద్యుత్ వంటి సదుపాయాలు ఏర్పరచిందని అన్నారు.మంత్రి సీతక్క నక్సలైట్ ఉద్యమంలో పని చేసినప్పుడు ఏ ఏ ఆదివాస గ్రామాలు తిరిగారో అక్కడ కనీస వసతులకు నోచుకోలేని ఆయా గ్రామాల్లో ఇప్పుడు ఎల్ఈడి వెలుగులతో ఆయా తండాలు, గ్రామాలు తులతూగుతున్నాయన్న విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివాసి వనవాస కళ్యాణం పేరిట దేశంలోని ఆదివాసి తండాల్లో,గ్రామాల్లో స్వచ్ఛందంగా సౌకర్యాలు అయిన తాగున్నీరు, రోడ్లు, విద్యుత్,అక్షరాస్యత లాంటివి కల్పించి ఆదివాసి ప్రజల్లో చైతన్యం నింపుతున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ అని తెలుసుకోవాలని అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో 2500 మంది సిక్కులను చంపితే రాజీవ్ గాంధీ హయాంలో 5000 మంది పైచిలుకు తమిళులను చంపితే రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ సీతక్కకు దేశభక్తులుగా కనిపిస్తున్నారు కానీ ఒక్క గాంధీని చంపిన గాడ్సే మాత్రం దేశద్రోహిగా కనిపించడం విడ్డూరంగా ఉందని ఏద్దేవాచేశారు..

## బస్టాండు పరిసర ప్రాంతాలలో జేబుదొంగలు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి




తొలిఅడుగు, గజ్వేల్, మే 14 : ప్రజ్ఞాపూర్ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు మహిళలకు, ప్రజలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా గురించి, అపరిచిత వ్యక్తుల గురించి, సామాజిక రుగ్మతల గురించి, అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా గజ్వేల్ షీటీమ్ బృందం ఆద్వర్యంలో అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దు ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ఎవరికీ తెలుపవద్దు. చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలని తెలిపారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి

బస్టాండు పరిసర ప్రాంతాలలో జేబుదొంగలు ఉంటారు జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని.

అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు.

పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దని సూచించారు.

రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ప్రతి అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీటీమ్ బృందం కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మహేష్, మరియు గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో రైతులు కన్నీరు



తొలిఅడుగుణ మణుగూరు, మే 14 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో ఉన్నటువంటి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలలో వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎంతో కష్ట పడి పండించిన పంటను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చెయ్యని నేపథ్యంలో వర్షాలు పడి రైతు కష్టం వృధా అవుతుంది కాని జిల్లా లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యే లు రైతులని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల గాని రైతాంగం పట్ల గాని ఎలాంటి భాద్యత లేనట్లు వ్యవహరిస్తుంది. అధికారులు మిల్లరతో కుమ్మకై 40 కిలో ల పెట్టవాల్సిన వరి ధాన్యం 42 కిలో లు పెట్టి రైతుల కష్టాన్ని దోచుకుంటున్న అధికారులు మిల్లర్ల యాజమాన్యం. అదేవిధంగా కాటా పెట్టిన వరి ధాన్యాన్ని కూడా రోజుల తరపడి కేంద్రాలో ఉంచడం లారీలు రాకపోవడం వలన ఇప్పుడొస్తున్న వర్షలకు ధాన్యం తడుస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా రైతులు పండించిన పంటను అదేవిధంగా వర్షానికి తడిచిన పంటను అధికారు కొనుగోలు చేసి కనీసా మద్దత్తు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షాన నష్ట పోయిన రైతులతో ప్రధాన ప్రతిపక్ష హోదాతో భారీ ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేస్తున్నామన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



తొలిఅడుగు, గజ్వేల్, మే 14 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద బుధవారం గజ్వేల్ ప్రభుత్వ పాఠశాల 1984 సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ నర్సయ్య మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ఎవరు వడదెబ్బ బారిన పడకుదని సదుద్దేశంతో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు,అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన పూర్వ విద్యార్థుల ను అభినందిస్తున్నామని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో మున్ముందు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తోట బిక్షపతి, అయిత సత్యనారాయణ,ఎన్ సీ శ్రీనివాస్,లయన్ నేతి శ్రీనివాస్, ఉమాదేవి, బ్రమరాంబ సుచరిత, ఎన్ సీ శ్రీనివాస్, గంగిశెట్టి శ్రీనివాస్, జగ్గయ్య గారి శ్రీనివాస్, రాందాస్ గౌడ్, తోట బిక్షపతి, గుంటుకు యాదగిరి, దూబకుంట లక్ష్మణ్, నర్సింలు, నేతి వేణుగోపాల్, ఓబుల్ రెడ్డి, గందె రమేష్, శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి, కృష్ణవేణి, జ్ఞానేశ్వర్, గౌరీశెట్టి శ్రీనివాస్,1984 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అంజన్న స్వాములు



తొలిఅడిగు, గజ్వేల్, మే 14 : వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామానికి చెందిన అంజన్న స్వాములు కొత్తపల్లి బాల్ రాజు గౌడ్, ఆకుల ప్రభాకర్,చాడ కర్ణాకర్ రేడ్డి, అనంతోజి నగేష్ చారి ,తోటా సాయి కిషోర్,చాడ నరేందర్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు భద్రకాళీ ఆలయాన్ని దక్షిణ భారతదేశపు స్వర్ణ దేవాలయం అంటారు. ఈ ఆలయం సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో బంగారు వర్ణంలో మెరిసిపోతుంది. వరంగల్, హనుమకొండ రహదారిలో కొండల మధ్య ఈ ఆలయం వుంది. ఈ అమ్మవారిని దర్శించుకుంటే కోరికలు తీరుతాయి వారు అన్నారు.

# టిఎస్ఏవైఎస్ నియోజక వర్గ కన్వీనర్ల నియామకం



తొలిఅడుగు, జనగామ, మే14 : తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం (టిఎస్ఏవైఎస్) జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కన్వీనర్ గా గండి ప్రవీణ్ కుమార్, పాలకుర్తి నియోజక వర్గం కన్వీనర్ గా గాడిపెల్లి యాకన్న ఎన్నికయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కన్వీనర్ గా మొగిలిపాక రవి ఎన్నికయ్యారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం (టిఎస్ఏవైఎస్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటి సమావేశంలో కొత్తగా ఎన్నికైన కన్వీనర్లకు నియామక పత్రాలు అందజేశారు.

# మద్యం మాఫియా.. ఏజెన్సీలో అడ్డగోలు దందా

- ఎక్కడపడితే అక్కడ తాగినోడుకి తాగినంత
- బెల్టు షాపుల్లోనూ కావాల్సిన బ్రాండ్లు
- ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- బెల్టు షాపులను అరికట్టండి
- నిబంధనలు పాటించని దుకాణాలను నియంత్రించండి
- సామాజిక సేవకులు కర్నే బాబురావు



తొలిఅడుగు, మణుగూరు, మే 14 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో మద్యం మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని,లక్షల్లో మద్యాన్ని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు అక్రమంగా కోట్ల రూపాయలకు పడగలెత్తేందుకు మాఫియాకు తెరలేపారని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలతో అడ్డగోలుగా దందా చేస్తున్నారని,సామాజిక సేవకుడు కర్నే బాబురావు ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో మద్యం షాపుల వ్యాపారులు సిండికేట్ తో విచ్చలవిడి అమ్మకాలకు తెర లేపారన్నారు. అధికారుల కనుసన్నల్లోనే 24 గంటల పాటు బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. ఓవైపు ప్రభుత్వ వైన్ షాపులలో మరో వైపు బెల్ట్ షాపులలో అధిక రేట్లకు మద్యం విక్రయాలు జరుగుతున్నా, ఎక్సైజు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీలు చేపట్టక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అధిక ధరలపై మద్యం ఆగడాలపై ఫిర్యాదు చేసేందుకు ఎవరైనా ఎక్సైజ్ కార్యాలయానికి వెళితే మాత్రం అక్కడ అధికారులు అందుబాటులో ఉండరని, కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి ఎవరైనా మద్యం ఆగడాలపై ప్రశ్నిస్తే నిజమా? మా దృష్టికి రాలేదే? అంటూ అమాయకపు చూపులు చూడటం అధికారులకు పరిపాటిగా మారిందన్నారు. మండల కేంద్రంలో ఎక్కడపడితే అక్కడ తాగినోడుకి తాగినంత మందు మస్తుగా దొరుకుతున్నదని, ఏ ఊర్లో చూసినా, ఏ సందులో చూసినా బెల్టుషాపులు పుట్టగొడుగులెక్క వెలుస్తున్నాయన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా వాటిలో మద్యం బహిరంగంగా విక్రయిస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడ చూసిన వైన్ షాప్ టు వయా బెల్టు షాప్ ల అక్రమ రవాణా ఆర్టీసీ కార్గో రవాణాను తలపిస్తుందన్నారు. ఏజెన్సీలో అధిక ధరలతో అక్రమ దందా, మూడు పువ్వులు ఆరు కాయలుగా తేజరిల్లుతోందన్నారు. ఈ విషయంలో సంబంధిత ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోందన్నారు. పట్టపగలే బెల్టు షాపులకు మద్యం తరలివెళ్తున్న, తెలిపినప్పటికీ, మద్యం అక్రమ విక్రయాల పట్ల ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టవు అన్నట్టు గాఢ నిద్రలో మునిగి పోయారని విమర్శించారు. మరోవైపు బెల్ట్ షాపుల వల్ల మద్యపానం వినియోగం పెరగడమే కాకుండా నియంత్రణ లేని మద్యం అమ్మకాలతో అనేకమంది అప్పుల పాలవుతున్నారని, మహిళలు వేధింపులకు గురవుతారని,అల్లరి మూకలు పెట్రేగి పోతాన్నారని అందువల్ల బెల్ట్ షాపులను ఎక్కడకక్కడ కట్టడి చేయాలన్నారు. ప్రజల ఫిర్యాదులకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి వీటిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మద్యం అక్రమ దందాను నియంత్రించి, నిబంధనలను పాటించని వైన్ దుకాణాలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# పానుగంటి ప్రవీణ్ తండ్రిని పారమర్శించిన టీబీఎన్ఆర్ రాష్ట్ర అధ్యక్షులు దారిపల్లి చంద్రన్న

తొలిఅడుగు, జనగామ, మే14 : పానుగంటి ప్రవీణ్ తండ్రిని పారమర్శించిన టీబీఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దారిపల్లి చంద్రన్న జనగామ జిల్లా టిబీఎన్ఆర్ కేస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పానుగంటి కాలేబ్ కుమారుడు గత కొన్ని రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని చనిపోయిన విషయం తెలుసుకొని రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రమన్న,, రాష్ట్ర కార్యదర్శి తోట్ల పరిష రాములు,బి ఆర్ టి యూ రాష్ట్ర అధ్యక్షులు పెయింటింగ్ సంఘం పంగ కిషన్ జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య,, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మ గళ్ళ కృష్ణ,, కోశాధికారి తాండ్ర రాములు,, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.. చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించినారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచి వారికి అన్ని. విధాలుగా అండగా నిలుస్తాము అని హామీ ఇచ్చారు.



# ట్రైన్ ఢీకొని అడవి దున్న మృతి...



తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, మే 14 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం జగ్గారం గ్రామం అడివి ఎర్ర బొక్కల చెరువు ప్రాంతంలో రైల్వే ట్రాక్ వద్ద మంగళవారం రాత్రి మణుగూరు నుండి సికింద్రాబాద్ వెళ్లే సూపర్ ఫాస్ట్ ట్రైన్ ఢీకొని అడివి దున్న మృతి చెందింది. సమాచారం అందిన వెంటనే అశ్వాపురం రేంజ్ ఆఫీసర్ రమేష్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. జిల్లా ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించనున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి ముందస్తు-అరెస్టులను ఖండించండిలి

– పందిళ్ళ కళ్యాణి–ఐద్వా మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు




తొలిఅడుగు, జనగామ, మే 14 : జనగామ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పందిళ్ళ కళ్యాణి డిమాండ్ చేశారు అందాల పోటీలను అడ్డుకుంటారని ఈనెల 14వ తేదీన అందాల పోటీలలో పాల్గొనే యువతులు వరంగల్ వెళుతున్న సందర్భంగా ముందస్తుగా ఐద్వా జిల్లా నాయకత్వాన్ని అరెస్టు చేశారు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పందిళ్ళ కళ్యాణి జనగామ పోలీస్ స్టేషన్లో అరెస్టు చేశారు ఈ అక్రమ అరెస్టులను జనగామ జిల్లా కమిటీ ఖండిస్తుంది అక్రమ అరెస్టులను చేయడం ద్వారా ఆ ఉద్యమాలను పోరాటాలను ఆపలేరని అభిప్రాయాలను నిరసనలు తెలిపే హక్కు ప్రతి పౌరులందరికీ ఉన్నదని మిస్ వరల్డ్ పోటీల వల్ల భారతదేశానికి గాని తెలంగాణ రాష్ట్రానికి గాని వచ్చేది ఏమీ లేదని ఆర్థిక అభివృద్ధి జరగదని రాష్ట్రం అప్పుల పాలవుతుంది తప్ప ప్రజలకు ఏమి ఉపయోగం లేదన్నారు ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని ఈ అందాల పోటీలను రద్దు చేయాలని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా పక్కన పెట్టి అందాల పోటీలకు కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా చేస్తున్నారని అన్నారు మహిళల ఆత్మ గౌరవాన్ని బంగపరిచే అందాల పోటీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్రమ ఇసుక తోలకాలు జరుపుతున్న వ్యక్తులపై కేసు నమోదు

తొలిఅడుగు, జూలూరుపాడు, మే 14 : మండలం లోని బేతాలపాడు పంచాయతీకి చెందిన ఆంగోతు సక్రు, కోరం నానయ్య, బల్లెం రంగయ్య అను ట్రాక్టర్ యాజమానులు తమ డ్రైవర్ లైన బానోతు బిక్కు, బానోతు నిఖిల్, సోడే వెంకన్న లతో కలిసి బేతాళ పాడు గ్రామ శివారును గల పెద్ద వాగులో నుండి కూలీల ద్వారా ఇసుకను ట్రాక్టర్లలలో నింపుతుండగా, జూలూరుపాడు పోలీసు వారు మెరుపు దాడి చేసి ,రెండు ఇసుకతో లోడ్ చేసినటువంటి ట్రాక్టర్ను మరియు ఇసుక లోడ్ చేయడానికి రెడీగా ఉన్న మరో ట్రాక్టర్ను పంచుల సమక్షంలో స్వాధీనపరుచుకొని, వాహన యజమానులు మరియు డ్రైవర్ల పై జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధావత్ రవి కేసు నమోదు చేయడం జరిగినది.

# సంపాదకీయం


అమర వీరుడు సుఖ్‌దేవ్

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ముగ్గురు అమర వీరుల త్యాగం మరువలేనిది. పంజాబ్ కేసరి బిరుదాంకితులైన, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపత్ రాయ్ సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా లాహోర్ లో జరిగిన నిరసన ఊరేగింపులలో ఇంగ్లీషు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ చేతిలో ఘోరంగా లాఠీ దెబ్బలు తిని, 1928 నవంబరు 17న మరణించారు. ఈ క్రమంలో లజపత్ రాయ్ హత్యకు ప్రతీకారంగా, స్కాట్ ను హతమార్చే వ్యూహం అమలులో పొరపాటున స్కాట్ అనుకుని జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను ముగ్గురికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురుతో పాటు సుఖ్ దేవ్ థాపర్ ను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో సాయంకాలం ఉరి తీశారు. అలా ఆ ముగ్గురు త్యాగ మూర్తులు అమరులైనారు. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 – మార్చి 23, 1931) భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, రాజ్‌గురుల సహచరుడు. సుఖ్ దేవ్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే సంస్థలో ముఖ్యమైన నాయకుడు. లాహోర్ నేషనల్ కాలేజిలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికి, ప్రపంచ విప్లవ పరిణామాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) ప్రాంభించాడంటారు. తన సహచరులైన భగత్ సింగ్ , కామ్రేడ్ రామచంద్ర, భగవతీ చరణ్ వోహ్రా లతో కలిసి లాహోరులో "నవ జవాన్ భారత సభ" ప్రారంభించాడు. దేశ స్వాంతంత్ర్యానికి యువతను ఉత్తేజితులను చేయడం, ప్రజలలో హేతు వాదాన్ని పెంపొందించడం, మత వైషమ్యాలను నిరోధించడం, అంటరాని తనాన్ని అరికట్టడం ఆ సంస్థ ఆశయాలు. పండిట్ రామప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర ఆజాద్‌ల ప్రభావం సుఖదేవ్‌పై బలంగా ఉండేది. ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో సుఖదేవ్ పాల్గొన్నాడు. 1927లో భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలా లజపత్ రాయ్ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయాడు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్ లతో భగత్ సింగ్ చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయనను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు.

భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను ప్రచురించారు. ఔుతీతీుఖత్ శీట జుఇవఏబ్‌అశీఅ ాాఅ ాావత్‌వఅఎవ ాాట ణమ్ఖ్ప్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ వివిధ శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింగ్ 2. సుఖ్ దేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీ లాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్ నాథ్ తివారి లకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణలో ఉన్న వారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హత మార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరి తీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరి తీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని...సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. తాపర్ సుఖ్ దేవ్, శివరామ్ రాజ్‌గురు లను లాహోర్ సెంట్రల్ జైలులో తర్వాత ఉరి తీశారు. వారి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు.సుఖ్ దేవ్ ను ఉరి తీయడానికి ముందు, ఆయన మహాత్మా గాంధీకి ఒక లేఖ వ్రాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో సుఖ్ దేవ్ విమర్శించాడు. సుఖ్ దేవ్‌కు ఉరి శిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ వోహ్రా ఇచ్చాడు. అయితే సుఖ్ దేవ్ స్వయంగా తన నేరాన్ని అంగీకరించాడని వోహ్రా వివరించాడు. ముగ్గురు త్యాగధనుల వీర మరణాలు వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యోద్యమము వైపుకు మరల్చింది.

# మణుగూరు పీవీ కాలనీ క్వార్టర్స్ లో చోరీల నివారణకు చర్యలు చేపట్టాలి

**– ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి వినతి పత్రం అందజేసిన కార్మిక సంఘాల నాయకులు, కాలనీవాసులు**




తొలిఅడుగు, మణుగూరు, మే 14 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా పీవీ కాలనీ క్వార్టర్స్ లో చోరీల నివారణకు సింగరేణి యాజమాన్యం పోలీసులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరుతూ ఏరియా కార్మిక సంఘాల నాయకులు ఏఐటియుసి సిఐటియు హెచ్ఎంఎస్ మరియు కాలనీవాసులు బుధవారం నాడు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ రాత్రి ఏరియా పివి కాలనీలో సుమారు ఏడు క్వార్టర్లలో దొంగలు హల్ చల్ చేశారనీ తమ క్వార్టర్ లో కూడా దొంగలు పడ్డారని కొన్నిచోట్ల కార్ల కీస్ కూడా ఎత్తుకు వెళ్లారనీ, బంగారం వెండి ఆభరణాలతో పాటు నగదు లక్ష్యంగా ఈ చోరీ జరిగినట్లుగా అర్థమవుతున్నదన్నారు. బాధిత కుటుంబాలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని ఇంట్లో చిన్న చిన్న వస్తువులే కానీ ముఖ్యమైన ఆభరణాలు జాగ్రత్త చేసుకోవటం కొంత ఉపశమనంగా భావించాలన్నారు, చోరీ సమాచారం అందుకున్న వెంటనే మన సెక్యూరిటీ అధికారులు పోలీసు అధికారులు కూడా చోరీ జరిగిన క్వార్టర్లను క్లూస్ టీంతో సందర్శించి ఆధారాలను సేకరించడంతోపాటు బాధితులకు కూడా ధైర్యం చెప్పి ఓదార్పు ఇవ్వటం అభినందనీయమని కానీ వేసవికాలం కుటుంబ సభ్యుల ప్రయాణాలు, పోలీస్ స్టేషన్ కి ఐదు కిలోమీటర్ల దూరం, ఉద్యోగుల నైట్ డ్యూటీలు పెద్దగా జన సంచారం లేని ప్రాంతం, కొన్ని క్వార్టర్లలో వెనుకనే దట్టమైన అటవీ ప్రాంతం, ఏదైనా సంఘటన జరిగినప్పుడు లేదా గుర్తు చేస్తేనే కానీ అమలు కానీ పోలీస్ పెట్రోలింగ్, జీతాల సమయంలో తప్ప మరలా ఆ ప్రాంతంలో పారా హుషార్ అని కాలనీ వాసులను అప్రమత్తం చేయని గూరా?లు ఇవన్నీ దొంగలకు కలిసి వస్తున్న అంశాలు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని పోలీస్ క్లూస్ టీంకి కూడా ఎలాంటి ఆధారాలు దొరక్కుండా హైటెక్ దొంగలు జాగ్రత్తలు తీసుకుంటూ వాళ్ళ లక్ష్యాన్ని చేధిస్తున్నారనీ ఆయన అభిప్రాయపడ్డారు ఉద్యోగులకు నైట్ షిఫ్ట్ డ్యూటీలు తప్పవు కుటుంబ సభ్యులకు వేసవి సెలవుల్లో లేదా పండుగలకు పబ్బాలకు శుభకార్యాలకు అత్యవసర పరిస్థితులలో మెరుగైన వైద్యానికి ఇతర ఊళ్ళకు ప్రయాణం తప్పనిసరి నిన్న రాత్రి జరిగిన చోరీ సంఘటనలతో పీవీ కాలనీ వాసులు ఆందోళనకు గురయ్యారన్నారు. గతంలో చోరీలు జరిగినా కూడా మూకుమ్మడిగా ఇన్ని క్వార్టర్లలో జరగటం పివి కాలనీలో తొలిసారనీ. ఈ సంఘటనలతో కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో నైట్ షిఫ్ట్ డ్యూటీ కి వెళ్ళిన కార్మికుడు తను చేసే పని మీద కన్నా నా క్వార్టర్ ఎలా ఉందో ఏమిటో అని ఆందోళనకు గురయ్యే అవకాశం ఎక్కువ దయచేసి దొంగతనాల నివారణకు ఏరియా యాజమాన్యం మరియు పోలీసు శాఖ సమన్వయంతో ఈ క్రింది చర్యలు చేపట్టాలని మనవి చేసుకుంటూ కాలనీవాసులకు భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అదేవిధంగా సోమవారం రాత్రి చోరీకి గురైన సొత్తు రికవరీ అయ్యేవిధంగా బాధితులకు న్యాయం చేసే విధంగా కూడా పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడాలని ఏరియా జిఎం గారిని వారు కోరారు.యాజమాన్యానికి వారు చేసిన సూచనలు పీవి కాలనీలో చోరీల నివారణకు చర్యల్లో భాగంగా యాజమాన్యం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చూడాలి ఇవి కాలనీ వారాంతపు సంతతో పాటు ఇతర ప్రధాన కూడలిలో కూడా సీసీ కెమెరాలు ఇంకా విస్తృత పరచాలి, కాలనీలో విద్యుదీకరణ మెరుగుపరచాలి, పీవీ కాలన చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ నిర్మించాలి, వివిధ రకాల చిరు వ్యాపారుల పేరుతో, చేతివృత్తుల పేరుతో, కొరియర్ సర్వీసుల పేరుతో, ఇతరత్రా వ్యాపకాలతో కాలనీ సందర్శించేవారు సెక్యూరిటీ వారి అనుమతి తప్పనిసరి చేయాలి వారిపై నిఘా ఏర్పాటు చేయాలి. కంపెనీ ద్వారా వాటర్ ట్యాంకుల క్లీనింగ్ ఇతరత్రా నిర్మాణ పనులకు వచ్చే వర్కర్లు రాకపోకలపై కూడా నిఘా తప్పనిసరి చేయాలి. ప్రతిరోజు సింగరేణి సెక్యూరిటీ విభాగం సమన్వయంతో కాలనీలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలి. పోలీస్ కంట్రోల్ రూమ్ నుపునరుద్ధరించాలి, పీవి కాలనీలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలి ప్రత్యేకించి ఎస్ టి పి ప్లాంట్, భద్రాద్రి స్టేడియం వెనుకగల అటవీ ప్రాంతం, కూనవరం వాటర్ ట్యాంక్, కూలగొట్టిన క్వార్టర్స్ ఇతర నిర్మానుష్య ప్రదేశాలలో గంజాయి సేవించేవారు, అమ్మేవారు ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై గతంలో మాదిరిగా పోలీసులు, యాజమాన్యం చర్యలు చేపట్టాలి, కాలనీ అభివృద్ధి దొంగతనాల నివారణ లక్ష్యంగా కాలనీ వెల్ఫేర్ కమిటీలు పునరుద్ధరించాలి ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు ఎం.వి రామనర్సయ్య, సిఐటియు నాయకుడు వల్లూరు వెంకటరత్నం,హెచ్ ఎంఎస్ ఉపాధ్యక్షురాలు.కొడిపల్లి శ్రీలత, కళ్యాణం రవికుమార్, ఐ ఎఫ్ టి యు నాయకుడు అంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్ళు మురుగు వాసన.

**– మంచి నీటి శుద్ధి చేయకుండానే నీటి విడుదల.**

**– సమయపాలన లేకుండా నీటి విడుదల.**



తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, మే 14 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో రెండు మూడు నెలలుగా మిషన్ భగీరథ పంపుల్లో వస్తున్న మంచి నీళ్ళు మురుగు వాసన వస్తున్నాయి అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం సాయంత్రం వచ్చే నీళ్ళు సమయ పాలన లేకుండా వారికి ఇష్టం వచ్చిన సమయానికి విడుదల చేస్తున్న వైనం. వారికి ఇష్టం వచ్చిన సమయానికి నీళ్ళు వదలడం తో ఆ నీరు మురుగు వాసన వస్తున్నాయి కొందరు ప్రజలు ఆ నీళ్ళు తాగి వాంతులు చేసుకుంటున్న వైనం మరి కొందరు ఈ నీరు తాగడంతో గొంతు నొప్పి,జలుబు,కడుపు నొప్పి,చర్మ వ్యాధులు వంటి రోగాలతో ఇబ్బంది పడుతున్న వైనం.....కనీసం నీటిని శుద్ధి చేసే సమయం లేదా...? ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం ఎంతవరకు సమంజసం. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు శుద్ధిచేసిన మంచి నీటిని సరఫరా చేయాలి అని కోరుతున్న ప్రజలు. సుమారు సంవత్సరం నుండి కనీసం డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన పూడిక తీయకపోవడంతో ఆ నీరు కూడా మంచినీటి పంపులలోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు. ప్రజల ప్రాణాలతో చెలగాటమా అంటూ ప్రజలు ఆవేదన అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# సిబిల్ స్కోర్ కు రాజీవ్ యువ వికాసం ఎంపిక కు సంబంధం లేకుండానే లోన్స్.!



తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, మే 14 : జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల కేంద్రం నందు ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్ మాట్లాడుతూ గత పదేళ్ల దొరల పాలనలో కల్వకుంట్ల కుటుంబానికే తప్ప తెలంగాణ రాష్ట్రంలోని ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడమే కాక, యువతకు ప్రభుత్వం తరఫున ఏమాత్రం లబ్ధి చేకూరలేదని, కానీ ఇందిరమ్మ రాజ్యంలో యువత స్వయం ఉపాధితో కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో యువతకు స్వయం ఉపాధి కోసం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని కొంతమంది దుష్ట శక్తులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు.

అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చాం. ప్రతిపక్షాలు రాజకీయాల కోసం యువత జీవితాలతో ఆడుకోవద్దు. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా మరియు వేగంగా జరుగుతుంది.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారిగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుంది. అభ్యర్థులు ధైర్యంగా ఉండండి తప్పుడు ప్రచారాలను నమ్మకండి.

## పిత్తాశయంలో రాళ్ళు ఎందుకు ఏర్పడతాయో తెలుసా..?




తొలిఅడుగు, పిత్తాశయంలో రాళ్లు ఏర్పడింతే.. కొన్నిసార్లు ప్రాణాంతకం కావచ్చు. దీనిని నిర్లక్ష్యం చేస్తే, రాళ్ల సంఖ్య వేగంగా పెరుగుతుంది.. రాళ్లు ఎక్కువగా పెరిగితే.. పిత్తాశయం పగిలిపోవచ్చు. ఇది ప్రాణాలను ప్రమాదంలో పడేస్తుంది. పిత్తాశయంలో రాళ్ళు ఉండటం తీవ్రమైన సమస్య.. చాలా సందర్భాలలో పిత్తాశయాన్ని తొలగించాల్సి ఉంటుంది. చాలా సార్లు, నిర్లక్ష్యం కారణంగా, పిత్తాశయంలో వందలాది చిన్న రాళ్ళు ఏర్పడతాయి. కొన్నిసార్లు, చాలా ఎక్కువ రాళ్ళు ఉంటే, పిత్తాశయం కూడా పగిలిపోవచ్చు. ఇది అత్యవసర పరిస్థితి.. అటువంటి పరిస్థితిలో, తక్షణ శస్త్రచికిత్స అవసరం. చాలా సార్లు రోగి పిత్తాశయం చీలిపోవడం వల్ల ప్రాణం పోతుంది.. కాబట్టి, పిత్తాశయ రాళ్ళు ఏర్పడే లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స ప్రారంభించాలి. పిత్తాశయుంలో రాళ్లు ఏర్పడడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఈ కారణాలలో రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. కొలెస్ట్రాల్, బిలిరుబిన్ వర్ణద్రవ్యం పెరుగుదల పిత్తాశయంలో రాళ్ళు ఏర్పడటానికి కారణమవుతుంది. పిత్తాశయంలో 80 శాతం పిత్తాశయ రాళ్ళు ఏర్పడటానికి కొలెస్ట్రాల్ కారణం.. ఇరవై శాతం కేసులలో మాత్రమే, బిలిరుబిన్ – కాల్షియం కారణంగా రాళ్ళు ఏర్పడతాయి. అందువల్ల, మీ కొలెస్ట్రాల్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవడం ముఖ్యం. దీనితో పాటు, బిలిరుబిన్– కాల్షియం పరీక్షలు కూడా చేయాలి. దీనితో పాటు, మీ ఆహారాన్ని సమతుల్యంగా ఉంచుకోండి. తద్వారా శరీరంలో కొలెస్ట్రాల్ – బిలిరుబిన్ పెరగవు. పిత్తాశయంలో రసాయన అసమతుల్యత రాళ్ళు ఏర్పడటానికి కారణమవుతుందని మీా న్యూఢిల్లీలోని గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగానికి చెందిన మాజీ డాక్టర్ అనన్య గుప్తా వివరించారు. పిత్తంలో కొలెస్ట్రాల్, కాల్షియం గ్లైకోలేట్, బిలిరుబిన్ అధిక స్థాయిలో ఉండటం వల్ల రాళ్ళు ఏర్పడతాయి. దీనితో పాటు, పిత్తాశయం పూర్తిగా ఖాళీ కానప్పుడు, రాళ్ళు కూడా ఏర్పడతాయి. దీనితో పాటు, వంశపారంపర్య కారణాలు కూడా ఉన్నాయి. కుటుంబంలో ఎవరికైనా పిత్తాశయ రాళ్ల చరిత్ర ఉంటే, దీనికి ఎక్కువ ప్రమాదం ఉంటుంది. పురుషుల కంటే స్త్రీలలో పిత్తాశయ రాళ్ళు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గర్భనిరోధక మాత్రలు తీసుకోవడం వల్ల ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. వయస్సు పెరగడం– తగినంత నీరు త్రాగకపోవడం కూడా ప్రమాదాన్ని పెంచుతుంది. పిత్తాశయ రాళ్ళు ఏర్పడకుండా నిరోధించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోండి. కొవ్వు, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.. మీ బరువును అదుపులో ఉంచుకోండి. తగినంత మోతాదులో నీరు త్రాగాలి. డీహైడ్రేషన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఇతర ఆరోగ్యకరమైన ఆహారాలను ఆహారంలో చేర్చండి. వాటిని తీసుకోవడం వల్ల పిత్తాశయ రాళ్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. పిత్తాశయంలో పిత్తాశయ రాళ్ళు ఉండే అవకాశం ఉంటే, అప్పుడు వైద్యుడితో తనిఖీ చేయించుకోండి.

# వేసవి వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా..?



తొలిఅడుగు, వేసవి వేడిలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతి సిద్ధమైన డ్రింక్స్ లలో బత్తాయి జ్యూస్ ప్రత్యేకమైనది. ఇందులో ఉండే విటమిన్ లు, ఖనిజాలు శరీరానికి శక్తిని అందించడమే కాదు.. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగడం వల్ల శక్తి, చర్మ ఆరోగ్యం, హైడ్రేషన్ మెరుగవుతుంది. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో శరీరం నీరసం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతిసిద్ధమైన డ్రింక్ లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో బత్తాయి జ్యూస్ అత్యుత్తమమైనదిగా చెప్పవచ్చు. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, ఫైబర్ తోపాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన మూలకాలు. ప్రతి రోజు బత్తాయి రసం తాగడం వల్ల ఈ పోషకాలు నిత్యం అందుతాయి. వేడి వల్ల శరీరం బలహీనంగా మారినప్పుడు గ్లాసంత బత్తాయి రసం తాగితే తక్షణం శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వేడి వల్ల ఏర్పడే నీరసం, తలనొప్పి వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల లోపలుండే వేడి తగ్గిపోతుంది. వేసవిలో అధికంగా కనిపించే హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ లభిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచే సహజ మార్గాల్లో ఇది ఒకటి. విటమిన్ సి శరీరంలో రోగాలకు ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు ద్వారా తీసుకునే జ్యూస్ ఈ శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగటం వల్ల మానసిక శక్తి కూడా ఉత్సాహంగా ఉంటుంది. ఈ డ్రింక్ తాగడం వల్ల చర్మంపై సహజమైన కాంతి కనిపిస్తుంది. వేసవిలో చర్మం పొడిబారే అవకాశం ఎక్కువగా ఉంటే.. బత్తాయి జ్యూస్ తాగడం ద్వారా చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. బత్తాయి రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించే గుణాలు ఇందులో ఉన్నాయి. వేసవిలో తక్కువ ఆహారం తీసుకునే సమయంలో జీర్ణక్రియ సహజంగా జరిగేందుకు ఇది ఎంతో మేలు చేస్తుంది. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం, శక్తిని నిలుపుకోవడం, చర్మ ఆరోగ్యం పరిరక్షించుకోవడం కోసం బత్తాయి జ్యూస్ నిత్యం తీసుకోవడం చాలా ఉపయోగకరం. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది.

# ఎగ్స్‌ని ఎలా తింటే ఆరోగ్యానికి మంచిది..?



తొలిఅడుగు, ఎగ్స్ మన రోజువారీ ఆహారంలో ముఖ్యమైన ప్రోటీన్ మూలంగా నిలుస్తున్నాయి. కానీ వాటిని తినే తీరు గురించి చాలా మందిలో అనేక సందేహాలు ఉంటాయి. నేరుగా ఉడికించి తినడం మంచిదా..? లేక కూరగాయలతో కలిపి ఆమ్లెట్ రూపంలో తీసుకోవాలా..? అనే ప్రశ్న చాలా మంది లోనూ కనిపిస్తుంది. ఉడికిన ఎగ్స్ లో శరీరానికి అవసరమైన ప్రోటీన్ తో పాటు విటమిన్-బా, దీ12, ఐ, జు, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఒక సాధారణ ఉడికిన ఎగ్ లో దాదాపు 6 గ్రాముల నాణ్యమైన ప్రోటీన్ ఉంటుంది. ఇది శరీర కణాల పునరుద్ధరణకు, కండరాల అభివృద్ధికి ఎంతో సహకరిస్తుంది. ముఖ్యంగా బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారు ఉడికిన ఎగ్స్ తీసుకుంటే తక్కువ కేలరీలతో ఎక్కువ ప్రోటీన్ అందుకుంటారు. అదనంగా నూనె లేదా మసాలా పదార్థాలు వాడకపోవడం వల్ల శరీరానికి హానికరమైన కొవ్వులు చేరకుండా ఉంటాయి. ఆమ్లెట్ లో టమాటా, క్యారెట్, బీన్స్, ఉల్లిపాయ వంటి కూరగాయలు కలిపితే జీర్ణవ్యవస్థకు అవసరమైన ఫైబర్, విటమిన్ లు లభిస్తాయి. ముఖ్యంగా ఉదయాన్నే తినే బ్రేక్‌ఫాస్ట్ గా ఇది శక్తినిచ్చే ఆహారంగా పని చేస్తుంది. కానీ కొందరు ఆమ్లెట్ తయారీలో ఎక్కువ నూనె, వెన్న, జున్ను వంటి అధిక కొవ్వు పదార్థాలు వాడుతారు. ఇలా చేస్తే ఆరోగ్యానికి ఉపయోగకరమైన ఆహారం హానికరంగా మారుతుంది. ఎక్కువ కేలరీలు, కొవ్వు శాతం పెరగడం వల్ల గుండె సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఉడికిన ఎగ్స్ తినడం వల్ల తక్కువ నూనెతో ఎక్కువ ప్రోటీన్, ఖనిజాలు అందుతాయి. అయితే ఆమ్లెట్ లో కూరగాయలు కలవడం వల్ల పోషక విలువలు ఇంకా పెరుగుతాయి. కానీ ఇందులో నూనె పరిమితంగా వాడాలి. తక్కువ నూనెతో తయారైన ఆమ్లెట్ శరీరానికి నెమ్మదిగా శక్తిని అందిస్తుంది. అలాగే గర్భిణులు, శారీరక శ్రమ ఎక్కువగా చేసే వారు మాత్రం ఆమ్లెట్ రూపంలో తీసుకుంటే శక్తిని పొందగలరు. ఎగ్స్ ని ఎలా తినాలో అనే విషయం పూర్తిగా వ్యక్తిగత అవసరాలపై ఆధారపడి ఉంటుంది. బరువు తగ్గాలని భావిస్తున్న వారు ఉడికిన రూపంలో తీసుకోవడం ఉత్తమం. కండరాల పెరుగుదల కోసం ప్రోటీన్ అవసరం ఉన్నవారు ఆమ్లెట్ తీసుకోవచ్చు. కానీ ఈ రెండింట్లోనూ పరిమిత మోతాదు పాటించడం ముఖ్యమైన విషయం. అలాగే ఎగ్స్ నాణ్యత ఉన్నవే తీసుకోవాలి. ఎగ్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ వాటిని తినే పద్ధతి.. తయారీ విధానం సరైనదిగా ఉండాలి. తక్కువ కేలరీలు కావాలంటే ఉడికిన ఎగ్స్ మంచి ఎంపిక. శక్తి అవసరం ఉన్నవారికి కూరగాయల ఆమ్లెట్ ఉపయోగకరం. మన శరీర అవసరాలను బట్టి ఏ రూపంలో అయినా తినవచ్చు.

# పాలతో అన్నం తినే అలవాటు ఉందా?

తొలిఅడుగు, పాలు–అన్నం మిశ్రమం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పైగా ఇలా తింటే జీర్ణం కావడం చాలా సులభం. ఇది శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. పాలు, అన్నం పోషక ప్రయోజనాలు గురించి చెప్పాలంటే.. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. పాలల్లో అన్నం వేసుకుని తినడం చాలా మందికి ఇష్టం. దీనిని తయారు చేయడం చాలా సులభం. ఇక జీర్ణం కావడం కూడా సులభమే. పాలు, అన్నం మిశ్రమం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. పాలు, అన్నం పోషక ప్రయోజనాలు గురించి చెప్పాలంటే.. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు, కండరాలు, నరాలను బలోపేతం చేస్తాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. బియ్యంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి శక్తికి మూలం. పాలు అన్నం త్వరిత శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం పూట తినడం వల్ల రోజంతా శక్తి స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. జీర్ణ ప్రయోజనాలు అందిస్తాయి. పాలు, అన్నం సులభంగా జీర్ణమవుతాయి. పాలతో సమస్య లేని వారికి, పాలతో అన్నం ఒక కంఫర్ట్ ఫుడ్. ఇది అధిక సమయం కడుపు నిండుగా ఉంచడానికి సహాయపడుతుంది. తద్వారా అతిగా తినే ధోరణిని తగ్గిస్తుంది. అయితే పాలు జీర్ణం కావడంలో సమస్యలు ఉన్నవారికి పాలతో అన్నం తినడం కూడా సమస్యలను కలిగిస్తుంది. అంతేకాకుండా పాలు, అన్నం కలిపి తినడం వల్ల కడుపులో ఆమ్లం ఉత్పత్తి అవుతుంది. పాలు, బియ్యం కేలరీలు అధికంగా ఉండే ఆహారాలు. ఇవి బరువు పెరగడానికి దారితీస్తాయి. దీన్ని క్రమం తప్పకుండా తింటే బరువు పెరిగే అవకాశం ఉంది. అయితే బరువు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉన్నవారు అప్పుడప్పుడు మితంగా తినవచ్చు. అయితే తిన్న వెంటనే నిద్రపోకూడదు. పాలన్నం తిన్న వెంటనే నిద్రపోతే జీర్ణక్రియకు అంతరాయం కలిగిస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా పాలన్నం చాలా పోషకమైన ఆహారం. కానీ దానిని తినడానికి ముందు శారీరక స్థితి, ఆహారపు అలవాట్లను పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే వైద్యుల సలహా తీసుకుని ఆపై తినడం బెటర్.



# తొలి ప్రయత్నంలోనే భారీ సక్సెస్

తొలిఅడుగు, హీరోయిన్లు నిర్మాతలుగా మారడం కొత్తేమి కాదు. సావిత్రి కాలం నుంచే ఉన్నది ఆ ట్రెండ్. కానీ చాలామంది అగ్ర కథానాయికలు నిర్మాతలుగా మారి చేతులు కాల్చుకున్నారు. ఎంతో నష్టపోయారు. నిర్మాణం గురించి అవగహన లేకపోవడం, విపరీతంగా ఖర్చు పెట్టడం, నమ్మి బాధ్యతలు అప్పచెప్పితే వాళ్ళు మోసం చెయ్యడం వంటి కారణాల వల్ల సావిత్రి, జయసుధ, సౌందర్య.. ఇలా ఎందరో నష్టపోయారు. తాజాగా సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టింది. అయితే, ఆమె తాను ఎంతో తెలివైన దానిని అని నిరూపించుకుంది. స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగా భారీ సక్సెస్‌ను అందుకున్నారు. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ అనే తన సొంత బ్యానర్ మీద నిర్మించిన తొలి చిత్రం 'శుభం'. ఈ మూవీ మే 9వ తేదీన విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి స్పందన లభించింది. మంచి కలెక్షన్లు వస్తున్నాయి. ఇక సినిమాకి మంచి ప్రశంసలు దక్కాయి. మంచి రివ్యూస్ వచ్చాయి. మొత్తానికి నిర్మాతగా సమంత మంచి సక్సెస్‌ను అందుకుంది. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ తదితరులు నటించారు. ఈ సినిమాలో సమంత అతిథి పాత్రలో మెరిసిన సంగతి తెలిసిందే.






# అంచనాలు తగ్గించుకున్న సితారే

తొలిఅడుగు, అమీర్ ఖాన్ గంపెడాశలు పెట్టుకున్న సితారే జమీన్ పర్ ట్రైలర్ విడుదలయ్యింది. రిలీజ్ డేట్ ఇంకా నెల రోజులకు పైగానే ఉన్నా హైప్ ప్లస్ బిజినెస్ కోసం అమీర్ చాలా త్వరగా వదిలేశారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించగా ఫ్యాన్స్ లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. మూడున్నర నిమిషాల సుదీర్ఘమైన ట్రైలర్ లో కథ మొత్తం చెప్పేశారు. తన ప్రవర్తన కారణంగా బాస్కెట్ బాల్ కోచ్ కు కోర్టు విచిత్ర శిక్ష విదిస్తుంది. అదేంటంటే మానసిక ఎదుగుదల సరిగా లేని ఒక బృందానికి కోచింగ్ ఇవ్వడం. ఇష్టం లేకపోయినా బాధ్యతను తీసుకున్న సదరు కోచ్ కు మొదటి రోజు నుంచే చుక్కలు కనిపిస్తాయి. చిత్ర విచిత్రంగా ఉన్న వాళ్ళ ప్రవర్తనలను ఒక తాటిపైకి తీసుకొచ్చి మ్యాచ్ ఎలా గెలిపించాడనే పాయింట్ మీద సితారే జమీన్ పర్ నడుస్తుంది. కాన్సెప్ట్ పరంగా చూస్తే తారే జమీన్ పర్, చెక్ దే ఇండియా, దంగల్ లాంటి చాలా సినిమాల షేడ్స్ ఇందులో కనిపించాయి. కాకపోతే ఇక్కడ మెంటల్ డిసేబుల్డ్ కాన్సెప్ట్ తప్ప మిగిలిన డ్రామా అంతా చాలాసార్లు చూసినట్టే అనిపిస్తుంది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఇవే తరహా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిస్ట్ గా అమీర్ తనవరకు న్యాయం చేసేలా ఉన్నా కంటెంట్ మాత్రం పాత సీసాలో కాసింత కొత్త సారాలా కనిపిస్తున్న మాట వాస్తవం .బాలీవుడ్ బాక్సాఫీస్ కు అమీర్ ఖాన్ కొత్త ఉత్సాహం తెస్తాడనే ఆశతో బయ్యర్లు ఎదురు చూస్తున్నారు. చావా తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దక్కలేదు. తర్వాత వచ్చినవి అంతంత మాత్రంగా ఆడాయి. కేసరి చాప్టర్ 2, రైడ్ 2 కొంత వరకు బాగానే వెళ్తున్నా వంద కోట్లు దాటేందుకు కిందా మీద పడ్డాయి కనక వాటిని ఇండస్ట్రీ హిట్స్ గా పరిగణించలేని పరిస్థితి.

# వీరమల్లు విడుదలకు ముహూర్తం కుదిరింది



తొలిఅడుగు, వాయిదాల మీద వాయిదాలతో అభిమానుల సహనానికి పెద్ద పరీక్ష పెడుతూ వచ్చిన హరిహర వీరమల్లు విడుదల తేదీ వ్యవహారం చివరి ఘట్టానికి చేరుకున్నట్టు లేటెస్ట్ అప్డేట్. డిస్ట్రిబ్యూటర్స్ నుంచి వస్తున్న విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ 13 ఈ ప్యాన్ ఇండియా మూవీ రిలీజ్ చేసేందుకు నిర్మాత ఏఎం రత్నం ఏర్పాట్లు మొదలుపెట్టినట్టు సమాచారం. బయ్యర్ల దగ్గర బిజినెస్ డీల్స్ పూర్తి చేయడానికి రిలీజ్ డేట్ కీలకం కాబట్టి ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. ముందు జూన్ మొదటి వారమే అనుకున్నారు కానీ టైం సరిపోదనే ఉద్దేశంతో రెండో వారానికి షిఫ్ట్ అయినట్టు ఇన్ సైడ్ న్యూస్. ఒకరకంగా ఇది మంచి డేటే. ఎందుకంటే ఫస్ట్ వీక్ లో కమల్ హాసన్ తగ్ లైఫ్ వస్తుంది. జూన్ 20 కుబేర ఉంది. ఆపై వారం 27 కన్నప్ప దిగుతాడు. సో ఉభయకుశలోపరి సూత్రం ప్రకారంగా ఇది సేఫ్ గేమ్ అవుతుంది. పాజిటివ్ టాక్ వస్తే పవన్ ఎంతలేదన్నా రెండు వారాలకు పైగానే స్ట్రాంగ్ రన్ రాబడతాడు. బ్లాక్ బస్టర్ అనిపించుకుంటే నెల రోజులు నిశ్చింతగా ఉండొచ్చు. టీమ్ అయితే ఆ నమ్మకంతోనే ఉంది. ప్రస్తుతం ట్రైలర్ కట్ పనులు జరుగుతున్నాయి. ఆర్ఆర్ఆర్ కన్సర్ట్ కోసం లండన్ వెళ్లిన కీరవాణి తిరిగి రాగానే రీ రికార్డింగ్ మొదలుపెట్టాలి. విడుదల తేదీకి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సో హరిహర వీరమల్లు పార్ట్ 1 స్పిరిట్ వర్సెస్ స్వోర్డ్ కు రంగం సిద్ధమైనట్టే. ఓజి ఎలాగూ సెప్టెంబర్ లో వచ్చే సూచనలు ఉన్నాయి కనక మధ్యలో మూడు నెలల గ్యాప్ సరిపోతుంది.

# బబ్లీగా ఉండే క్యారెక్టర్‌లో కనిపిస్తా



తొలిఅడుగు, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్ బ్యానర్ పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్స్ గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. భైరవం మే 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అదితి శంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఈ సినిమాలో బబ్లీగా ఉండే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. ఇది నా ఒరిజినల్ క్యారెక్టర్‌కి దగ్గరగానే ఉంటుంది. ఈ మల్టీస్టార్ సినిమాలో నటించడం మరచిపోలేని అనుభూతినిచ్చింది. హీరోలు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్‌లు తమిళ్ మాట్లాడతారు. దీంతో ఈ సినిమాలో నటించడం సులభంగా అనిపించింది. ముగ్గురు హీరోలు అద్భుతంగా నటించారు. శ్రీ చరణ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. నాకు డ్యాన్స్ చాలా ఇష్టం. ఇందులో రెండు డాన్సింగ్ నెంబర్స్ ఉన్నాయి. ఆ రెండు కూడా నాకు ఫేవరెట్. -నిర్మాత రాధమోహన్ ప్రతిరోజు సెట్‌కి వచ్చేవారు. షూటింగ్‌ని చాలా ఎంజాయ్ చేసేవారు. విజయ్ కనకమేడల - చాలా మంచి క్లారిటీ ఉన్న డైరెక్టర్. ఆయనకు ఆర్టిస్టుల నుంచి ఎలాంటి నటనను రాబట్టుకోవాలో తెలుసు"అని అన్నారు.

# ఉప్పల్‌కు మొండి చెయ్యి



తొలిఅడుగు, భారత్– పాకిస్థాన్ దేశాల మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం నేపథ్యం లో ఐపిఎల్ సీజన్ 2025ను భారత క్రికెట్ బోర్డు (బిసిసిఐ) మ ధ్యలోనే నిలిపి వేసింది. అయితే యుద్ధ మేఘాలు తొలగిపోయి ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడంతో ఐపిఎల్‌ను తిరిగి నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం రీషెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. టోర్నమెంట్‌లో మిగిలిన 17 మ్యాచ్‌లను నిర్వహించేందుకు బిసిసిఐ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐపిఎల్ మధ్యలో ఆగిపోయే సమయానికి హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడు మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ఇందులో ఒకటి లీగ్ మ్యాచ్ కాగా, మరో రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఉన్నాయి. కానీ, తాజా షెడ్యూల్‌లో హైదరాబాద్‌కు ఒక్క మ్యాచ్ కూడా కేటాయించలేదు. నిజానికి సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దక్షిణాదిలోని హైదరాబాద్, చెన్నై, బెంగళూరులలోనే మిగిలిన మ్యాచ్‌లను నిర్వహిస్తారని అందరూ భావించారు. ఐపిఎల్ నిర్వాహకులు మాత్రం అందరి అంచనాలను తారుమారు చేస్తూ ఉత్తరాది నగరాల్లోనే ఎక్కువ మ్యాచ్‌లను నిర్వహించాలని నిర్ణయించారు. హైదరాబాద్, చెన్నైలకు ఒక్క మ్యాచ్ కూడా దక్కలేదు. సౌత్‌లో ఒక్క బెంగళూరుకు మాత్రమే ఛాన్స్ లభించింది. ఇక ఉత్తరాదికి చెందిన లక్నో, అహ్మదాబాద్, ఢిల్లీ, జైపూర్, కోల్‌కతా, ముంబైలకు మిగిలిన మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం దక్కింది. హైదరాబాద్‌కు మాత్రం ఐపిఎల్ నిర్వాహకులు మొండిచెయ్యి చూపారు. ఒక్క మ్యాచ్ కూడా కేటాయించకపోవడంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. ఇతర నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లకు అభిమానుల నుంచి మంచి స్పందన లభించడం అనవాయితీగా వస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంకా మూడు లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా ఉప్పల్‌కు ఒక్కటి కూడా కేటాయించక పోవడంతో అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాతో జరగాల్సిన మ్యాచ్ అర్ధాంతరంగా రద్దు కావడంతో టికెట్లు కొనుగోలు చేసిన అభిమానులు ఆవేదనకు గురయ్యా రు. రీషెడ్యూల్‌లో హైదరాబాద్‌కు కనీసం ఒక్క మ్యాచ్ అయినా కేటాయిస్తారని భావించినా నిరాశే మిగిలింది.

# దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల ప్రకటన




తొలిఅడుగు, ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్–2025 ఫైనల్‌కు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా తమ తమ జట్లను ప్రకటించాయి. 2025 డబ్ల్యుటిసి ఫైనల్ లార్డ్స్ వేదికగా జూన్ 11 నుంచి 15వరకు జరగనుంది. ఇరుజట్లు 15 మంది ఆటగాళ్లతో కూడిన జట్ల వివరాలను వెల్లడించాయి. గాయం కారణంగా శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు దూరమైన రెగ్యులర్ కెప్టెన్, పాట్ కమిన్స్ జట్టులోకి ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అలాగే ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్, పేసర్ జోష్ హాజిల్‌వుడ్ కూడా గాయం నుంచి కోలుకుని టెస్టు జట్టులోకి రీఎంట్రీ ఇచ్చారు. ఇక స్పిన్నర్ మ్యాట్ కుహ్నెమన్‌కు కూడా ఆసీస్ సెలక్టర్లు డబ్ల్యూటిసి ఫైనల్ ఆడే జట్టులో చోటు దక్కింది. ఇక దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా బవుమా ఎంపికవ్వగా.. పేసర్లు రబడా, ఎన్గిడి తిరిగి టెస్ట్ జట్టులో చోటు దక్కించుకున్నారు. 2023-25 డబ్ల్యుటిసి టెస్ట్‌లో భాగంగా దక్షిణాఫ్రికా 12 టెస్టుల్లో 8 విజయాలతో 69.44 పాయింట్లతో అగ్రస్థానంలో, ఆస్ట్రేలియా 19 మ్యాచ్‌ల్లో 13 విజయాలతో 67.54 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తుది పోరుకు అర్హత సాధించాయి.

# విజయవంతమైన కెప్టెన్ విరాట్ కోహ్లి




తొలిఅడుగు, ఇంగ్లండ్ పర్యటనకు ముందు క్రికెట్ అభిమానులకు చేదు వార్త. టీమిండియా రన్ మెషిన్, టెస్ట్ క్రికెట్ ఫార్మాట్‌లో విజయవంతమైన కెప్టెన్ విరాట్ కోహ్లి టెస్టులకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో సోమవారం భావోద్వేగభరిత పోస్ట్ పెట్టాడు. "14 ఏళ్ల క్రితం తొలిసారిగా టెస్టు క్రికెట్ జెర్సీ ధరించా.. తెల్ల జెర్సీలో ఆడటం వ్యక్తిగతంగా నా మనసుకు చాలా ప్రత్యేకమైనది. నిశ్శబ్దమైన ఆనందం.. సుదీర్ఘమైన రోజులు.. ఎవరికీ కన్పించని చిన్న చిన్న క్షణాలు నాతో ఎప్పటికీ ఉంటాయి అలాంటి ఈ ఫార్మాట్ నుంచి దూరం జరగడం అంత తేలిక కాదు. కానీ, నా నిర్ణయం సరైనదే అనిపిస్తోంది. ఈ ఫార్మాట్ కోసం నేను ఎంతో ఇచ్చా. నేను ఆశించిన దానికంటే ఎక్కువే ఇది నాకు తిరిగిచ్చింది. మనసు నిండా సంతృప్తితో, కృతజ్ఞతాభావంతో దీని నుంచి వైదొలుగుతున్నా.." అని కోహ్లి తన పోస్టులో రాసుకొచ్చాడు. కాగా.. గతేడాది టి20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ, కోహ్లి, జడేజా ఆ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పారు. ఇటీవల రోహిత్ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించగా.. తాజాగా కోహ్లి కూడా రిటైర్ అవుతున్నట్లు బిసిసిఐ సమాచారమిచ్చాడు. 2011 మధ్యలో టెస్టు క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కోహ్లి.. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 46.85సగటుతో 9,230 పరుగులు సాధించాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టెస్టుల్లో 46.85 సగటు సాధించిన నాల్గో బ్యాటర్ కోహ్లి మాత్రమే. ఈ ఫార్మాట్‌లో విరాట్ వ్యక్తిగత అత్యధిక స్కోరు 254 పరుగులు. 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో చివరి టెస్టు ఆడాడు. టెస్టుల్లో ఎన్నో గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడిన విరాట్.. పదివేల పరుగుల మైలురాయికి కొద్ది దూరంలోనే నిలిచి.. ఈ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు.

# 2027 ప్రపంచకప్‌కు కోహ్లి, రోహిత్ డౌటే..




తొలిఅడుగు,: టీం ఇండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు.. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర అవుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో వీరిద్దరి అభిమానులు ఎంత మనస్తాపానికి గురయ్యారు. గత ఏడాది జరిగిన టి–20 ప్రపంచకప్ విజయం తర్వాత వీరిద్దరు టి–20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఇప్పుడు టెస్టుల నుంచి తప్పుకోవడంతో కేవలం వన్డేల్లో మాత్రమే వీరిరువురి ఆట చూసే ఛాన్స్ ఫ్యాన్స్‌కి లభిస్తుంది. రోహిత్ కెప్టెన్సీలో టి–20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ సొంత చేసుకుంది. వన్డే ప్రపంచకప్ కూడా ఫైనల్స్‌కు వెళ్లి చేజార్చుకుంది. ఇప్పుడు రోహిత్, విరాట్ టార్గెట్ వన్డే ప్రపంచకప్పే. అయితే ఇది జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని టిం ఇండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. ఇద్దరు వన్డేల్లో గొప్ప ఆటగాళ్లని, 2027ల సెలక్షన్ కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో మనం చెప్పలేమని అన్నారు. "రోహిత్, కోహ్లి ప్రపంచకప్ జట్టులో ఉంటారో లేదో.. చెప్పలేం. ఒకవేళ సెలక్షన్ కమిటీ వాళ్లపై నమ్మకం ఉంచితే ఇద్దరు మరో ప్రపంచకప్ ఆడుతారు. నా అభిప్రాయం ప్రకారం అయితే.. వాళ్లు 2027 ప్రపంచకప్ ఆడరు. వచ్చే ఏడాది ఒకవేళ వాళ్లిద్దరు మంచి ఫామ్‌లోకి వస్తే.. అది కూడా శతకాలు బాదితేనే అప్పుడు దేవుడు కూడా వాళ్లను జట్టు నుంచి దూరం చేయలేడు" అని గవాస్కర్ పేర్కొన్నారు.

# పంజాబ్, ఢిల్లీ మ్యాచ్ మళ్లీ నిర్వహిస్తాం




తొలిఅడుగు, పంజాబ్, ఢిల్లీ జట్ల ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐపిఎల్ మ్యాచ్‌ను బిసిసిఐ అర్ధాంతరంగా నిలిపివేసింది. భారత్–పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బిసిసిఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ పునఃప్రారంభ షెడ్యూల్‌లో అర్ధాంతంగా నిలిచిన మ్యాచ్ గురించి బిసిసిఐ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ క్రమంలో బిసిసిఐ ఆ మ్యాచ్‌ను తిరిగి మళ్లీ నిర్వహిస్తామని మంగళవారం ప్రకటించింది. ఆరోజు మ్యాచ్ నిలిచే సమయానికి పంజాబ్ జట్టు 10.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది. సాధారణంగా మ్యాచ్ రద్దయితే ఇరుజట్లకు చెరో పాయింట్ కేటాయిస్తారు. కానీ, రెండు టీమ్‌లకు పాయింట్లు కేటాయించడంపై బిసిసిఐ స్పందించలేదు. మే 24న జైపూర్‌లో పంజాబ్, ఢిల్లీ తలపడనున్నట్లు తాజాగా ప్రకటించింది. పంజాబ్ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడి 15 పాయింట్లతో ఉంది. మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో ఒక దాంట్లో గెలిచినా ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరడం ఖాయం. ఐపిఎల్ పునఃప్రారంభ షెడ్యూల్ ప్రకారం బెంగుళూరు, జైపూర్, ఢిల్లీ, లక్నో, అహ్మదాబాద్, ముంబయిల్లో లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ జూన్ 3న జరగనుంది.